RNI: APTEL/2010/36742

# న్యూస్ వార్

వార్తా పత్రిక

TELANGANA RISING GLOBAL SUMMIT

నల్లగొండ | epaper.news war.com | బుధవారం 15, ఏప్రిల్ 2026 | సంపుటి :16 సంచిక :25 | ఎడిటర్: నటవా కృష్ణారావు | పేజీలు : 4 , వెల.2.00





ఆ ఐదు దేశాలూ మాకు

## నష్టపరిహారం చెల్లించాలి

### ఐక్యరాజ్యసమితికి ఇరాన్ లేఖ..

తమపై దాడులు చేయడంలో అమెరికా-ఇజ్రాయెల్‌కు సహకరించిన ఐదు అరబ్ దేశాలు నష్టపరిహారం చెల్లించాలని ఇరాన్ డిమాండ్ చేసింది. ఇరాన్ రాయబారి, శాశ్వత ప్రతినిధి అమీర్-సయీద్ ఇరావానీ తాజాగా ఐక్యరాజ్యసమితి సెక్రటరీ జనరల్ ఆంటోనియో గుటెర్రెస్, భద్రతా మండలి అధ్యక్షుడు జమాల్ ఫరేస్ అల్-రోవాయిలకు లేఖలు రాశారు. 2



పెరిగిన కార్ల వినియోగం..

## ట్రాఫిక్ సమస్య మరింత తీవ్రం

భాగ్యనగరంలో వాహనాల వాడకం రోజురోజుకూ పెరిగిపోతోంది. ఒకప్పుడు సామాన్యుడికి కారు అనేది ఓ కల అనే చెప్పుకోవాలి. ఇప్పుడా పరిస్థితి లేదు. సామాన్య, మధ్య తరగతి ప్రజలు కార్లను కొనుగోలు చేస్తున్నారు. ఆదాయం పెరగడం, సులభంగా బ్యాంక్ లోన్లు లభ్యం కావడం వంటి కారణాలతో సామాన్యుడు కూడా కారుకు సై అంటున్నాడు. ఫలితంగా నగరంలో ఎక్కడపడితే అక్కడ ట్రాఫిక్ జామ్ ఏర్పడుతోంది. 2



2

భారతదేశం

## ముక్కలవ్వలేదంటే అంబేడ్కర్ కారణం: హరీశ్ రావు..

ప్రపంచంలోనే భారత్ అతి పెద్ద ప్రజాస్వామిక దేశంగా ఉందంటే డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ రచించిన రాజ్యాంగ స్ఫూర్తి వల్లేనని ఎమ్మెల్యే తన్నీరు హరీశ్ రావు అన్నారు. ప్రస్తుతం చాలా దేశాలు ముక్కలవుతున్నాయని, అంతర్గత యుద్ధాలు జరుగుతున్నాయని పేర్కొన్నారు. భారతదేశంలో 28 రాష్ట్రాలున్నా దేశం ఒక్కటిగా వర్ధిల్లుతుందన్నారు. అందుకు అంబేడ్కర్ రచించిన రాజ్యాంగమే కారణమన్నారు. ఈరోజు(మంగళవారం) అంబేడ్కర్ జయంతి సందర్భంగా సిద్దిపేట రూరల్ మండలం తడకపల్లిలో బాబాసాహెబ్ విగ్రహాన్ని హరీశ్ రావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అంబేడ్కర్ కొందరివాడు కాదని.. అందరి వాడని వ్యాఖ్యానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే హరీశ్ రావు మాట్లాడుతూ..'చాలా దేశాలు విడిపోతున్నాయి.

# దేశానికి గాంధీ, అంబేడ్కర్ రెండు కళ్లు



కాంగ్రెస్ కేబినెట్‌లో దళితులకు ప్రాధాన్యం

దళిత బిడ్డ బడ్జెట్ ప్రవేశపెడితే చూడలేకపోతున్నారు

మహిళా రిజర్వేషన్లు, సీట్ల పెంపుపై కేంద్రం గందరగోళం

సీఎం రేవంత్ రెడ్డి



లోయర్ ట్యాంక్‌బండ్‌లో నిర్వహించిన డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ జయంతి వేడుకల్లో సీఎం రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం సీఎం మాట్లాడు తూ.. దేశానికి గాంధీ, అంబేడ్కర్ రెండు కళ్లన్నారు. స్వాతంత్ర్య పోరాటంలో మహాత్మా గాంధీ పాత్ర ఎంత ఉందో.. దేశాభివృద్ధిలో అంబేడ్కర్ పాత్ర అంతే ఉందన్నారు. తెలంగాణ ఉద్యమంలో గద్దర్ పాత్రను ఎవరూ మర్చిపోలేరని సీఎం తెలిపారు.

వార్త 2లో

కేటీఆర్.. నీ చెల్లి అడిగే ప్రశ్నలకు

## సమాధానం చెప్పు.. మహేశ్ గౌడ్ సవాల్

బీఆర్ఎస్, మాజీ మంత్రి కేటీఆర్‌పై టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో దుర్మార్గమైన పరిపాలన చేశారని ధ్వజమెత్తారు. కేటీఆర్ పాదయాత్ర చేస్తానంటున్నారని.. ఆయన పాదయాత్ర కాదని.. ఏం చేసినా రాష్ట్ర ప్రజలు బీఆర్ఎస్‌ని క్షమించరని హెచ్చరించారు. 2



ఇందిరమ్మ ఇళ్లపై ప్రతిపక్షాలు

## కుట్రలు చేస్తున్నాయి: భట్టి విక్రమార్క

దేశంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య రాజకీయ పార్టీ కాంగ్రెస్‌లో మనమంతా పని చేయటం అదృష్టమని తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క వ్యాఖ్యానించారు. ఈ దేశానికి కాంగ్రెస్ స్వాతంత్ర్యం తెచ్చిందని ఉద్ఘాటించారు. దేశంలో ఏ పార్టీకి ఇంతటి ఘన చరిత్ర లేదని పేర్కొన్నారు. 2



## సిఎం పదవికి నితీష్ కుమార్ రాజీనామా..



బీహార్ ముఖ్యమంత్రి పదవికి నితీష్ కుమార్ రాజీనామా చేశారు. గవర్నర్ కు నితీష్ కుమార్ మంగళవారం తన రాజీనామా లేఖను అందజేశారు. 21 ఏళ్ల పాటు నితీష్ కుమార్ సిఎం పదవిలో కొనసాగారు. నితీష్ కుమార్ రాజీనామాతో కాసేపట్లో బీహార్ కొత్త సిఎం పేరు ప్రకటనున్నారు. సిఎం రేసులో సామ్రాట్ చౌదరి, నిత్యానంద, రేణుదేవిలు ఉన్నారు. కాగా, నితీష్ ఇటీవల రాజ్యసభకు ఎన్నికైన సంగతి తెలిసిందే. ఆయన రాజ్యసభకు వెళ్లాలని నిర్ణయించుకోవడంతో సిఎం పదవి నుంచి తప్పుకున్నారు.

యుద్ధంతో రూ.25 లక్షల కోట్ల

## నష్టం: ఇరాన్

అమెరికా-ఇజ్రాయెల్‌తో జరిగిన యుద్ధంతో తమకు రూ.25 లక్షల కోట్ల నష్టం జరిగినట్లు ఇరాన్ వెల్లడించింది. ఇది ప్రాథమిక అంచనా మాత్రమేనని, ఇంకా ఎక్కువే నష్టం ఉండొచ్చని తెలిపింది. దాడులకు బాధ్యులైన దేశాల నుంచి నష్ట పరిహారం కోరతామని ప్రకటించింది. కాగా.. అమెరికా-ఇజ్రాయెల్-ఇరాన్ మధ్య దాదాపు 40 రోజులపాటు యుద్ధం జరిగింది. యుద్ధం మొదటి రోజే.. అమెరికా, ఇజ్రాయెల్ దాడుల్లో ఇరాన్ సుప్రీం లీడర్ అయతొల్లా అలీ ఖమేనీ మృతి చెందాడు. ఆయనతోపాటు పలువురు ఉన్నతాధికారులు కూడా ప్రాణాలు కోల్పోయారు. దీంతో గల్ఫ్ దేశాల్లోని అమెరికా స్థావరాలపై ఇరాన్ భీకర దాడులు చేసింది. ఇరు దేశాల దాడులతో పశ్చిమాసియాలో తీవ్ర ఉద్రిక్తత పరిస్థితులు నెలకొన్నాయి. అయితే, ఇటీవల ట్రంప్ పిలుపుతో ఇరాన్ షరతులతో కూడిన కాల్పుల విరమణ ఒప్పందానికి అంగీకరించిన సంగతి తెలిసిందే.



2 లో..



## అంబేడ్కర్ కొందరి వాడు కాదు.. అందరి వాడు: కేటీఆర్

# ఆ ఐదు దేశాలూ మాకు నష్టపరిహారం చెల్లించాలి

### ఐక్యరాజ్యసమితికి ఇరాన్ లేఖ..

హైదరాబాద్, న్యూస్‌వార్ ప్రతినిధి

తమపై దాడులు చేయడంలో అమెరికా-ఇజ్రాయెల్‌కు సహకరించిన ఐదు అరబ్ దేశాలు నష్టపరిహారం చెల్లించాలని ఇరాన్ డిమాండ్ చేసింది. ఇరాన్ రాయబారి, శాశ్వత ప్రతినిధి అమీర్-సయీద్ ఇరావానీ తాజాగా ఐక్యరాజ్యసమితి సెక్రటరీ జనరల్ ఆంటోనియో గుటెర్రెస్, భద్రతా మండలి అధ్యక్షుడు జమాల్ ఫరేస్ అల్-రోవాయిలకు లేఖలు రాశారు.అమెరికా-ఇజ్రాయెల్‌కు సహకరించిన బహ్రెయిన్, సౌదీ అరేబియా, ఖతార్, యూఏఈ, జోర్డాన్‌ల నుంచి తమకు నష్టపరిహారం ఇప్పించాలని ఐక్యరాజ్యసమితికి సయీద్ ఇరావానీ విజ్ఞప్తి చేశారు. కొన్ని గల్ఫ్ దేశాలు అమెరికాకు సహాయం చేశాయని, తమ భూభాగం, గగనతలం ఉపయోగించుకునే అవకాశం ఇచ్చినట్లు ఇరాన్ ఆరోపించింది. ఆ అరబ్ దేశాల వల్లే ఇరాన్‌పై దాడులు జరగడానికి వీలైందని, ఈ కారణంగా ఆ దేశాలు కూడా బాధ్యత వహించాల్సి ఉంటుందని ఇరాన్ అభిప్రాయపడింది. ఈ డిమాండ్‌తో గల్ఫ్ దేశాలు, ఇరాన్ మధ్య సంబంధాలు మరింత క్షీణించే అవకాశం కనబడుతోంది. ఇప్పటికే ఉద్రిక్తంగా ఉన్న పరిస్థితి మరింత సంక్లిష్టం అవడం ఖాయంగా కనిపిస్తోంది. అయితే తమ ఆరోపణలను ఇరాన్ అంతర్జాతీయ చట్టాల ప్రకారం నిరూపించాల్సి ఉంటుంది. యుద్ధంలో ఆయా దేశాల ప్రత్యక్ష లేదా పరోక్ష పాత్రను సాక్ష్యాలతో సహా చూపించాల్సి ఉంటుంది. లేకపోతే ఈ డిమాండ్ అమలు కావడం దాదాపు అసాధ్యం.

# కేటీఆర్.. నీ చెల్లి అడిగే ప్రశ్నలకు సమాధానం చెప్పు.. మహేశ్ గౌడ్ సవాల్

ఖమ్మం జిల్లా, న్యూస్‌వార్ ప్రతినిధి

బీఆర్ఎస్, మాజీ మంత్రి కేటీఆర్‌పై టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో దుర్మార్గమైన పరిపాలన చేశారని ధ్వజమెత్తారు. కేటీఆర్ పాదయాత్ర చేస్తానంటున్నారని.. ఆయన పాదయాత్ర కాదని.. ఏం చేసినా రాష్ట్ర ప్రజలు బీఆర్ఎస్‌ని క్షమించరని హెచ్చరించారు. కేసీఆర్.. అప్పులు చేసి ఫాంహౌస్‌లో పడుకున్నారని ఎద్దేవా చేశారు. కేటీఆర్ పాదయాత్రకు ముందు మీ చెల్లి కవిత అడుగుతున్న ప్రశ్నలకు సమాధానం చెప్పాలని సవాల్ విసిరారు. గత పదేళ్ల కేసీఆర్ హయాంలో ఏం చేశారని.. ఆర్థిక మంత్రి మల్లు భట్టివిక్రమార్క లెక్కలతో సమాధానాలు అడుగుతుంటే కేసీఆర్ అండ్ కో సతమతమవుతున్నారని విమర్శించారు. బీఆర్ఎస్ నేత సంతోశ్‌రావు ఎలా సంతోషంగా ఉన్నారో.. మాజీ మంత్రి హరీశ్‌రావు ఆనందం ఏంటో మీ దోపిడీ ఎంతో.. మీ చెల్లెలు కవిత చెబుతోందని సెటైర్లు గుప్పించారు. పదేళ్లు దోపిడీకి అలవాటు పడి నేడు పదవులు కోల్పోయి ప్రజల ఆగ్రహానికి గురై నేడు విలవిలలాడుతున్నారని విమర్శించారు. కేటీఆర్ అండ్ కో పిచ్చిమాటలు మాట్లాడుతూ అనవసర ఆరోపణలు చేస్తున్నారని ఆగ్రహించారు.

### కాంగ్రెస్‌ది ప్రధాన పాత్ర..

ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నూతన కమిటీ బాధ్యతల స్వీకారం కార్యక్రమం ఈరోజు(మంగళవారం) జరిగింది. ఈ కార్యక్రమానికి టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఎంపీ రామసాయం రఘురాంరెడ్డి, ఎమ్మెల్యేలు మట్టా రాగమయి దయానంద్, రాందాస్ నాయక్ హాజరయ్యారు. ఈ సందర్భంగా మహేశ్ కుమార్ గౌడ్ మాట్లాడారు. కాంగ్రెస్ ప్రపంచంలోనే ఎక్కడ లేని విధంగా ఈ దేశంలో ప్రధాన పాత్ర పోషిస్తోందని చెప్పుకొచ్చారు. ఖమ్మం జిల్లా.. కాంగ్రెస్‌కి ఎప్పుడూ అండగా నిలిచిందని ఉద్ఘాటించారు. బ్లాక్ కాంగ్రెస్ కార్యకర్తగా ఉన్న పీవీ నరసింహ రావు దేశ ప్రధాని అయ్యారని ప్రస్తావించారు. ఇది ఒక్క కాంగ్రెస్‌కే సాధ్యమని తెలిపారు.

# పెరిగిన కార్ల వినియోగం.. ట్రాఫిక్ సమస్య మరింత తీవ్రం



హైదరాబాద్, న్యూస్‌వార్ ప్రతినిధి

భాగ్యనగరంలో వాహనాల వాడకం రోజురోజుకూ పెరిగిపోతోంది. ఒకప్పుడు సామాన్యుడికి కారు అనేది ఓ కల అనే చెప్పుకోవాలి. ఇప్పుడా పరిస్థితి లేదు. సామాన్య, మధ్య తరగతి ప్రజలు కార్లను కొనుగోలు చేస్తున్నారు. ఆదాయం పెరగడం, సులభంగా బ్యాంక్ లోన్లు లభ్యం కావడం వంటి కారణాలతో సామాన్యుడు కూడా కారుకు సై అంటున్నాడు. ఫలితంగా నగరంలో ఎక్కడపడితే అక్కడ ట్రాఫిక్ జామ్ ఏర్పడుతోంది. ముఖ్యంగా ఐటీ హబ్‌లైన రాయదుర్గం, ఖాజాగూడ, బయోడైవర్సిటీ జంక్షన్, హైటెక్ సిటీ ప్రాంతాల్లో నిత్యం తీవ్రమైన ట్రాఫిక్ సమస్యతో వాహనదారులు తెగ ఇబ్బందులు పడుతున్నారు.

### రాయుదర్గంలో ట్రాఫిక్ జామ్...

రాయదుర్గం ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఖాజాగూడ జంక్షన్, ఇండియన్ ఆయిల్ పెట్రోల్ బంక్ నుంచి బయోడైవర్సిటీ జంక్షన్ వరకు, గెలాక్సీ బై ఆరో రియాల్టీ ప్రాంతాల్లో నిరంతరాయంగా ట్రాఫిక్ జామ్ కొనసాగుతోంది. ఐటీ ఉద్యోగులు, టెక్ కంపెనీలు, షాపింగ్ మాల్స్ కారణంగా ఈ ప్రాంతాల్లో వాహనాలు భారీగా క్యూ కడుతున్నాయి. అటు.. హైటెక్ సిటీ, మాదాపూర్, గచ్చిబౌలి ప్రాంతాల్లోనూ ఇదే పరిస్థితి. దీంతో ఉద్యోగులు గంటల తరబడి ట్రాఫిక్‌లో చిక్కుకుపోవాల్సిన పరిస్థితి నెలకొంది.

# మహిళలకు రూ.2 వేలు, ఫ్రీ ఎల్పీజి సిలిండర్లు.. బిజెపి హామీల వర్షం

చెన్నై: తమిళనాడులో జరగనున్న ఎన్నికల నేపథ్యంలో భారతీయ జనతా పార్టీ హామీల వర్షం కురిపించింది. రాష్ట్రంలో తమ ప్రభుత్వం ఏర్పడితే.. మహిళలందరికీ నెలకు రూ. 2,000 చొప్పున సహాయం అందిస్తామని.. ఉచిత ఎల్పీజి సిలిండర్లు ఇస్తామని బిజెపి ప్రకటించింది. మంగళవారం చెన్నైలో బిజెపి నాయకుడు జేపీ నడ్డా.. పార్టీ మేనిఫెస్టోను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో తమిళనాడు బీజేపీ అధ్యక్షుడు నైనార్ నాగేంద్రన్, బీజేపీ నాయకులు కె. అన్నామలై, తమిళిసై సౌందరరాజన్ సహా పార్టీకి చెందిన ఇతర కీలక నాయకులు కూడా పాల్గొన్నారు.

# దేశానికి గాంధీ, అంబేడ్కర్ రెండు కళ్లు

### కాంగ్రెస్ కేబినెట్‌లో దళితులకు ప్రాధాన్య

### దళిత బిడ్డ బడ్జెట్ ప్రవేశపెడితే చూడలేకపోతున్నారు

### మహిళా రిజర్వేషన్లు, సీట్ల పెంపుపై కేంద్రం గందరగోళం

### సీఎం రేవంత్ రెడ్డి

హైదరాబాద్,న్యూస్‌వార్ ప్రతినిధి

లోయర్ ట్యాంక్‌బండ్‌లో నిర్వహించిన డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ జయంతి వేడుకల్లో సీఎం రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం సీఎం మాట్లాడు తూ.. దేశానికి గాంధీ, అంబేడ్కర్ రెండు కళ్లన్నారు. స్వాతంత్ర్య పోరాటంలో మహాత్మా గాంధీ పాత్ర ఎంత ఉందో.. దేశాభివృద్ధిలో అంబేడ్కర్ పాత్ర అంతే ఉందన్నారు. తెలంగాణ ఉద్యమంలో గద్దర్ పాత్రను ఎవరూ మర్చిపోలేరని సీఎం తెలిపారు. గత ప్రభుత్వ కేబినెట్‌లో దళితులకు ప్రాధాన్యం ఇవ్వలేదని విమర్శించారు. కాంగ్రెస్ కేబినెట్‌లో దళితులకు ప్రాధాన్యం ఇచ్చామన్నారు. దళిత బిడ్డ బడ్జెట్ ప్రవేశపెడితే చూడలేకపోతున్నారంటూ విమర్శించారు.

### ఓర్వలేకపోతున్నారు...

గతంలో భట్టి విక్రమార్కకు సీఎల్పీ నేత హోదాను తొలగించేలా కుట్రలు జరిగాయని సీఎం రేవంత్ ఆరోపించారు. ఎస్సీ



నాయకుడు స్పీకర్‌గా, ఆర్థిక మంత్రిగా ఉండకూడదా అని ప్రశ్నించారు. గత పదేళ్లలో ఎనాడైనా డైట్ ఛార్జీలు పెంచారా అని నిలదీశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్‌కు పట్టం కడితే ఓర్వలేకపోతున్నారంటూ వ్యాఖ్యానించారు. తెలంగాణ పబ్లిక్ స్కూల్ విధానంతో పిల్లల భవిష్యత్తు మారుతుందని తెలిపారు. ఇంటిగ్రేటెడ్, పబ్లిక్ స్కూల్స్ ఏర్పాటుకు కృషి చేస్తున్నామని చెప్పారు. అధికారంలోకి వచ్చాక 67వేల ప్రభుత్వ ఉద్యోగాలు కల్పించామన్నారు. 67వేల ఉద్యోగాల్లో 87శాతం ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకే వచ్చాయని వెల్లడించారు.

### తప్పులు సరిదిద్దుతూ పాలన...

పదేళ్ల విధ్వంసం.. వందేళ్ల నష్టానికి దారి తీసిందని సీఎం వ్యాఖ్యానించారు. ఆనాడు చేసిన అప్పులు చెల్లిస్తూ.. తప్పులు సరిదిద్దుతూ పాలన కొనసాగిస్తున్నామని వివరించారు. మహిళా రిజర్వేషన్లు, సీట్ల పెంపుపై కేంద్రం గందరగోళం సృష్టిస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. మహిళా రిజర్వేషన్ల ముసుగులో దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం చేస్తున్నారని ఆరోపించారు. 50 శాతం జనాభా ఆధారంగా.. మరో 50 శాతం జీఎస్‌డీపీ( ఆధారంగా హైబ్రిడ్ మోడల్‌లో డీలిమిటేషన్ చేపట్టాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ హయాంలోనే మహిళా రిజర్వేషన్ బిల్లుకు రాజ్యసభలో ఆమోదం లభించిందని.. కానీ లోక్‌సభలో కొన్ని పార్టీలు అడ్డుకున్నాయని సీఎం రేవంత్‌రెడ్డి గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్లపై ప్రతిపక్షాలు కుట్రలు చేస్తున్నాయి: భట్టి విక్రమార్క

ఖమ్మం జిల్లా, న్యూస్‌వార్ ప్రతినిధి

దేశంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య రాజకీయ పార్టీ కాంగ్రెస్‌లో మనమంతా పని చేయటం అదృష్టమని తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క (దీప్త్యఁఱ ఎఱఎతీఋఝఖతీఝు) వ్యాఖ్యానించారు. ఈ దేశానికి కాంగ్రెస్ స్వాతంత్ర్యం తెచ్చిందని ఉద్ఘాటించారు. దేశంలో ఏ పార్టీకి ఇంతటి ఘన చరిత్ర లేదని పేర్కొన్నారు. ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నూతన కమిటీ బాధ్యతల స్వీకార కార్యక్రమం ఈరోజు (మంగళవారం) జరిగింది. ఈ కార్యక్రమానికి టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఎంపీ రామసాయం రఘురాంరెడ్డి, ఎమ్మెల్యేలు మట్టా రాగమయి దయానంద్, రాందాస్ నాయక్ హాజరయ్యారు. అలాగే, అంబేడ్కర్ 135వ జయంతి సందర్భంగా ఖమ్మం నగరంలోని జడ్పీ సర్కిల్‌లో అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలవేసి భట్టి విక్రమార్క, మహేశ్ కుమార్ గౌడ్ నివాళు లర్పించారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడారు.

### ప్రతిపక్షాలు కుట్రలు చేస్తున్నాయి..

నేడు దేశాన్ని ఏలుతున్న బీజేపీ కూడా కాంగ్రెస్ తర్వాతే వచ్చిందని భట్టి విక్రమార్క ప్రస్తావించారు. దేశంలో ఎక్కడ లేని విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలో అభివృద్ధి కార్యక్రమాలను, సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు మేలు చేస్తోంటే రైతులకు ఆ మేలు జరగకూడదని ప్రతిపక్షాలు కుట్రలు చేస్తున్నాయని ధ్వజమెత్తారు. రూ.22,500 కోట్లతో రాష్ట్రంలో ఇళ్ల నిర్మాణం చేపట్టామని వివరించారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంపై ప్రతిపక్షాలు కుట్ర చేస్తున్నాయని ఆగ్రహించారు.పేదలకు ఇళ్లు దక్కకూడదనే లక్ష్యంతో ప్రతిపక్షాల నేతలు దుర్మార్గమైన మాటలు మాట్లాడుతున్నారని మండిపడ్డారు. తమ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కాంగ్రెస్ శ్రేణులకు పిలుపునిచ్చారు.

### కాంగ్రెస్ బలోపేతానికి కృషిచేద్దాం..

కాంగ్రెస్ బలోపేతానికి అందరం ఐక్యంగా కృషిచేద్దామని భట్టి విక్రమార్క సూచించారు. మహిళలకు రూ.57 వేల కోట్ల వడ్డీ లేని రుణాలు ఇచ్చామని వెల్లడించారు. కాంగ్రెస్‌పై ప్రతిపక్షాల నేతలు చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. గత పదేళ్లు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పార్టీని కాపాడుకునేందుకు ప్రాణాలు ఫణంగా పెట్టి పోరాడారని ప్రశంసించారు. పార్టీ కోసం అంకితభావంతో పనిచేద్దామని సూచించారు. పార్టీకోసం కష్టపడిన వాళ్లకి తప్పకుండా గుర్తింపు దక్కుతుందని మల్లు భట్టి విక్రమార్క పేర్కొన్నారు.

# భారతదేశం ముక్కలవ్వలేదంటే అంబేడ్కర్ కారణం: హరీశ్ రావు..

సిద్దిపేట: ప్రపంచంలోనే భారత్ అతి పెద్ద ప్రజాస్వామిక దేశంగా ఉందంటే డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ రచించిన రాజ్యాంగ స్ఫూర్తి వల్లేనని ఎమ్మెల్యే తన్నీరు హరీశ్ రావు అన్నారు. ప్రస్తుతం చాలా దేశాలు ముక్కలవుతున్నాయని, అంతర్గత యుద్ధాలు జరుగుతున్నాయని పేర్కొన్నారు. భారతదేశంలో 28 రాష్ట్రాలున్నా దేశం ఒక్కటిగా వర్ధిల్లుతుందన్నారు. అందుకు అంబేడ్కర్ రచించిన రాజ్యాంగమే కారణమన్నారు. ఈరోజు(మంగళవారం) అంబేడ్కర్ జయంతి సందర్భంగా సిద్దిపేట రూరల్ మండలం తడకపల్లిలో బాబాసాహెబ్ విగ్రహాన్ని హరీశ్ రావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అంబేడ్కర్ కొందరివాడు కాదని.. అందరి వాడని వ్యాఖ్యానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే హరీశ్ రావు మాట్లాడుతూ..'చాలా దేశాలు విడిపోతున్నాయి. అంతర్యుద్ధాలతో సతమతమవుతున్నాయి. స్వాతంత్ర్యం వచ్చి ఇన్నేళ్లయినా దేశం ఒక్కటిగానే ఉంది. అందుకు అంబేడ్కర్ మహానుభావుడే కారణం. అమెరికా లాంటి అభివృద్ధి చెందిన దేశాల్లో మహిళలకు ఓటు హక్కు రావడానికి చాలా దశాబ్దాలు పట్టింది. కానీ, మన రాజ్యాంగంలో మహిళలు, పురుషులు, కోటీశ్వరులు, పేదవారనే తేడా లేకుండా అంబేడ్కర్ అందరికీ ఓటు హక్కు కల్పించి ప్రజాస్వామ్య స్ఫూర్తికి నాంది పలికారు. ఆయన చాలా పేద కుటుంబంలో జన్మించారు. యువత బాబాసాహెబ్‌ను చూసి స్ఫూర్తి పొందాలి. అణగారిన వర్గాల కోసం ఆయన కృషి చేశారు. దళితుల అభ్యున్నతి కోసం దళిత బంధు పథకాన్ని మాజీ సీఎం కేసీఆర్ తెచ్చారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఎస్సీ డిక్లరేషన్ పెట్టి రెండున్నర ఏళ్లయినా ఒక్క హామీ అమలు చేయలేదు. విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ ఇవ్వక మధ్యలోనే చదువులు ఆగిపోతున్నాయి. కాంగ్రెస్ ప్రభుత్వంలో ఎస్సీ కార్పొరేషన్‌ను డమ్మీ చేశారు. రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చాక అంబేడ్కర్ ఓవర్సీస్ స్కాలర్‌షిప్ పథకం ఆగిపోయింది. సెక్రటేరియట్‌కి అంబేడ్కర్ పేరు పెట్టాం. దేశంలో ఏ రాష్ట్రం అలా చేయలేదు. అంబేడ్కర్ ఆలోచనతోనే తెలంగాణ వచ్చింది. 125 అడుగుల అంబేడ్కర్ విగ్రహాన్ని కేసీఆర్ పెట్టారని రేవంత్ రెడ్డి ఆ విగ్రహానికి కనీసం పూలమాల కూడా వేయడం లేదు' అన్నారు.

# అంబేడ్కర్ కొందరి వాడు కాదు.. అందరి వాడు: కేటీఆర్

హైదరాబాద్, న్యూస్‌వార్ ప్రతినిధి

బీఆర్ఎస్ కార్యాలయంలో అంబేడ్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మాట్లాడుతూ.. పోరాడితే పోయేదేమీ లేదన్న శ్రీశ్రీ చెప్పిన మాట నిజం అయిందని.. ప్రపంచంలోనే అతిపెద్ద అంబేడ్కర్ విగ్రహాన్ని కేసీఆర్ ఏర్పాటు చేశారని తెలిపారు. అయితే కాంగ్రెస్ ప్రభుత్వం 125 అడుగుల అంబేడ్కర్ విగ్రహానికి సంకెళ్లు వేసి బందీ చేసిందని ఆరోపించారు. ఈసారి బందీ చేస్తే సంకెళు బద్దలు కొడతామని పిలుపు ఇచ్చిన వెంటనే విగ్రహాన్ని ఓపెన్ చేశారని వ్యాఖ్యానించారు.

### అంబేడ్కర్‌కు గౌరవం ఇవ్వలేదు...

అంబేడ్కర్ తత్వం 'బోధించు, సమీకరించు, పోరాడు'తోనే కేసీఆర్ తెలంగాణ రాష్ట్రాన్ని సాధించారని కేటీఆర్ పేర్కొన్నారు. గురుకులాలను రేవంత్ రెడ్డి ప్రభుత్వం పట్టించుకోవడం లేదని విమర్శించారు. గురుకులాల్లో మరణ మృదంగం మోగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ అంబేడ్కర్‌ను రాజకీయ అవసరాలకు మాత్రమే వాడుకుంటోంది తప్ప.. ఎన్నడూ నిజమైన గౌరవం ఇవ్వలేదని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నంత కాలం అంబేడ్కర్‌కు భారతరత్న ఇవ్వలేదన్నారు. అంబేడ్కర్ అభయ హస్తం పథకాన్ని అమలు చేయకుండా ఆయనను అగౌరవపరుస్తున్నారని ఆరోపించారు. దళిత బంధు లాంటి పథకాలను తీసుకొచ్చిన కలేజా ఉన్న నాయకుడు కేసీఆర్ అని కేటీఆర్ కొనియాడారు.

### మూసి కాంట్రాక్టు ఎస్సీ, ఎస్టీ, బీసీలకు ఇస్తారా...

ఎస్సీ, ఎస్టీ, బీసీలకు ప్రభుత్వ కాంట్రాక్టుల్లో అవకాశాలు ఇస్తామని కాంగ్రెస్ మోసం చేసిందని మాజీ మంత్రి విమర్శించారు. లక్షన్నర కోట్ల కాంట్రాక్టుల్లో 72 శాతం ఎస్సీ, ఎస్టీ, బీసీలకు ఇచ్చారా అని ప్రశ్నించారు. మూసి కాంట్రాక్టు ఎస్సీ, ఎస్టీ, బీసీలకు ఇస్తారా అని నిలదీశారు. కాంగ్రెస్ మోసాలను రాష్ట్రంలోని ప్రతి దళిత, బీసీ, మైనార్టీ కుటుంబాలకు చేర్చి పోరాడాలని కేటీఆర్ పిలుపునిచ్చారు. ఏప్రిల్ 20న జగిత్యాలలో జరిగే బహిరంగ సభకు కేసీఆర్ హాజరవుతాని ప్రకటించారు. కాంగ్రెస్ డిక్లరేషన్‌పై బహిరంగ సభలు నిర్వహించేలా ప్లాన్ చేసుకోవాలని సూచించారు.

### కాంగ్రెస్, బీజేపీ దొందూ దొందే..

పార్లమెంట్ భవనానికి అంబేడ్కర్ పేరు పెట్టాలని బీజేపీని డిమాండ్ చేశామని.. అసెంబ్లీలో తీర్మానం కూడా చేశామని కేటీఆర్ తెలిపారు. బీజేపీ, కాంగ్రెస్ వాళ్లకు ఏ మాత్రం గౌరవం ఉన్నా స్పందించే వారన్నారు. కాంగ్రెస్, బీజేపీ దొందూ దొందే అని.. అంబేడ్కర్ అంటే గిట్టని వారే అని విమర్శించారు. అంబేడ్కర్‌ను కొందరి వాడుగా చిత్రీకరించే ప్రయత్నాలు జరుగుతున్నాయని.. మహాత్మా గాంధీ లాగే అంబేడ్కర్ అందరి వాడని స్పష్టం చేశారు. 'జై భీమ్, జై కేసీఆర్, జై తెలంగాణ' నినాదాలతో ముందుకు సాగుతామని కేటీఆర్ స్పష్టం చేశారు.

# ప్రజాస్వామ్య వ్యవస్థలను వైసిపి నిర్వీర్యం చేసింది: పార్థసారధి

అమరావతి:

ఉగ్రవాద సంస్థలకు వైసిపికి తేడా లేదని ప్రజల అభిప్రాయం అని ఎపి మంత్రి పార్థసారధి తెలిపారు. తల్లి, చెల్లి కూడా మాజీ సిఎం వైసిపి జగన్ మోహన్ రెడ్డిపై శాపనార్థాలు పెడుతున్నారని అన్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. జగన్ తన స్వలాభం కోసం దేనికైనా తెగిస్తారని.. వైఎస్ కుటుంబ గౌరవాన్ని రోడ్డుపైకి ఈడ్చారని విమర్శించారు. ఉగ్రవాద భావజాలం వ్యాపింపచేసి ఎపిని నాశనం చేయాలని వైసిపి చూస్తోందని, ప్రతిపక్షాలపై దాడులు చేయడమే వైసిపి పనిగా పెట్టుకుందని మండిపడ్డారు. జగన్ చెబితే ఆత్మాహుతి దళంగా పనిచేస్తామని..ఆ పార్టీ నేతలు చెబుతున్నారని, వైసిపి రాజకీయ పార్టీనా? లేక ఉగ్రవాద సంస్థనా? అని పార్థసారథి ప్రశ్నించారు. ఎపిలో గత ఐదేళ్లలో అరాచక పాలన సాగిందని, వైసిపి నేతలు చట్టాన్ని తమ చేతుల్లోకి తీసుకుంటున్నారని, ప్రజాస్వామ్య వ్యవస్థలను వైసిపి నిర్వీర్యం చేసిందని ధ్వజమెత్తారు. అధికార మదంతో వైసిపి నేతలు సామాన్యులను వేధించారని, అభివృద్ధికంటే విధ్వంసానికే వైసిపి ప్రాధాన్యత ఇచ్చిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. వైసిపి అరాచకాలపై ప్రజలు తిరగబడే రోజు దగ్గరలోనే ఉందని పార్థసారధి హెచ్చరించారు.

న్యూస్ వార్
వార్తా పత్రిక

**సంపాదకీయం...**

# 27లక్షల మందికి ఓటు లేనట్టేనా?

ఏనాడూ కనీవినీ ఎరుగని విధంగా ఈసారి పశ్చిమబెంగాల్ ఎన్నికల ఘట్టంపై దేశమంతా ఉత్కంఠతో చూస్తోంది. దీనికి కారణం దాదాపు 27 లక్షల మంది ఓటర్లు జాబితాలో లేకుండానే ఎన్నికలు జరగనుండడం. వీరందరి అభ్యంతరాలు ఇంకా న్యాయపరిశీలనలోనే ఉన్నాయి. పోలింగ్ నాటికి వీరి పరిస్థితి ఏమవుతుందో చెప్పలేం. ఇంతవరకు ఎటూ తేలక వీరంతా త్రిశంకు స్వర్గంలో తేలియాడుతున్నారు. ఫలితంగా ఓటర్ల జాబితా సమగ్ర సవరణ (సర్) జరగక ముందున్న అసలు 7.66 కోట్ల ఓటర్ల జాబితా ఇప్పుడు 12% వరకు కుదించుకుపోయింది. వివాదాలమయంగా తయారైన ఈ సవరణ ప్రక్రియ ప్రజాస్వామ్య ఆదర్శాలనే సవాలు చేస్తోంది. ఓటర్ల జాబితాలో తప్పుల తడకలు, అర్హులైన ఓటర్ల పేర్లు తొలగిపోవడం, తదితర సమస్యలు ప్రజాస్వామ్య మూలాలనే ప్రశ్నార్థకం చేస్తున్నాయి. ఇది ఎన్నికల ప్రక్రియ విశ్వసనీయతను దెబ్బతీస్తుంది. చివరకు ఓటర్ల జాబితా సమగ్ర సవరణ ప్రక్రియ అనుమానాస్పదంగా మారుతోంది. ఇలాంటి పరిస్థితుల్లో రాజ్యాంగానికి ధర్మరక్షకులుగా ఉన్న రాష్ట్రపతి, రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కులను కాపాడవలసిన బాధ్యత కలిగిన సుప్రీం కోర్టు జోక్యం చేసుకుంటేగానీ ఈ ఎన్నికల ప్రక్రియ పవిత్రత సిద్ధించదు.

రాజ్యాంగం లోని ఆర్టికల్ 326 చెబుతున్న ప్రకారం వయోజన ఓటు హక్కు ఆధారంగా పార్లమెంట్, అసెంబ్లీ ఎన్నికలు జరుగుతుంటాయి. భారత పౌరులు ఎవరైనా 18ఏళ్లు నిండితే ఓటు హక్కు పొందే బాధ్యత తప్పనిసరి. ఈ మేరకు నమోదు చేయించుకోవలసి ఉంటుంది. ఇక 324(1) ప్రకారం పార్లమెంట్, అసెంబ్లీ ఎన్నికలకు సన్నద్ధం కావడం, ఓటర్ల జాబితాలను తయారు చేయడం, సవరించడం, ఎన్నికలను పర్యవేక్షించడం, మార్గదర్శకాలు జారీ చేయడం ఇవన్నీ ఎన్నికల కమిషన్ నిర్వర్తించాల్సిన విధులు. కానీ పౌరులు తమ పొరపాటు లేకుండానే ఓటు హక్కును కోల్పోయే పరిస్థితి పశ్చిమబెంగాల్‌లో ఇప్పుడు ఏర్పడింది. పౌరుల సార్వత్రిక వయోజన ఓటు హక్కు అనే భావనపై ఎన్నికల సంఘం వైఖరి తీవ్రమైన ప్రశ్నలు లేవనెత్తింది. పశ్చిమబెంగాల్‌లో దాదాపు 92 లక్షల మంది పేర్లను 'తార్కిక అసమానతలు' పేరున తొలగించడం, ఈ పేర్ల తొలగింపుపై 60 లక్షల మంది అభ్యంతరాలు లేవదీయడం, ప్రజాస్వామ్య సూత్రాలనే ప్రశ్నిస్తోంది. వీడుతున్న ఆక్రమణల చెర ఈచర్య పౌరులు తమ ఓటు హక్కును, ఎన్నికల్లో నిలబడే హక్కును, వారి తప్పిదం లేకుండానే తొలగించిందనే విమర్శలు తీవ్రంగా వచ్చాయి. రాష్ట్రంలో ఎన్నికల ముందు ఓటర్ల జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ (సర్) ప్రక్రియను ఎన్నికల కమిషన్ చేపట్టడం, దానికి పెట్టిన గడువులు కూడా అనుమానాస్పదంగా ఉన్నాయి. ఏప్రిల్ మే నెలల్లో ఎన్నికల షెడ్యూల్ ప్రకటించడానికి ఎన్నికల కమిషన్ ఓ వైపు సిద్ధమవుతూ మరోవైపు 92 లక్షల మందిని ఓటర్ల జాబితాల్లోంచి తొలగించడం, ఓటర్ల నమూనా



జాబితాను ఫిబ్రవరి 28న ప్రకటించడం ఇవన్నీ ఒక పద్ధతి లేకుండా ఎందుకింత హడావుడిగా చేశారో తెలియడం లేదు. తార్కిక వైరుధ్యం లేదా తార్కిక వ్యత్యాసం పేరున జాబితానుంచి పేర్లు తొలగించడంపై దాదాపు 60లక్షల మంది తమ అభ్యంతరాలను లేవదీశారు. వీరంతా సుప్రీం కోర్టును ఆశ్రయించడంతో ఈ పిటిషన్లపై సుప్రీం కోర్టు విచారణ చేపట్టింది. పేర్లు తొలగింపుపై ఎన్నికల కమిషన్ చేసిన వాదనలు సుప్రీం కోర్టును ఏమాత్రం ప్రభావితం చేయలేదు. భారత దేశ వాస్తవ పరిస్థితులకు, ఎన్నికల కమిషన్ అనుసరిస్తున్న విధానాలకు ఎక్కడా పొంతన కుదరడం లేదని సుప్రీం కోర్టు అసంతృప్తి వెలిబుచ్చింది. అయినప్పటికీ ఎన్నికల కమిషన్ తన సవరణ ప్రక్రియను కొనసాగించుకోవచ్చని గ్రీన్ సిగ్నల్ ఇవ్వడం చర్చనీయాంశం అవుతోంది. అయితే తొలగించబడిన లక్షలాది మంది ఓటర్ల పేర్లను తిరిగి జాబితాలో చేర్చుకునే ప్రక్రియకు సుప్రీం కోర్టు బాధ్యత వహించడం హర్షణీయమే. వాస్తవానికి ఆ పని ఎన్నికల కమిషన్ చేయాల్సింది. అభ్యంతరాలను పరిష్కరించి జాబితాలను కట్టుదిట్టం చేయడానికి సుప్రీం కోర్టు ఏప్రిల్ 7 వరకు ఎన్నికల కమిషన్‌కు గడువు ఇచ్చింది. గడువు లోగా పరిష్కరించడానికి వీలుగా 700 మందికి పైగా న్యాయమూర్తులను నియమించేలా సుప్రీం కోర్టు ఎన్నికల కమిషన్‌కు సహకరించింది. కానీ తార్కిక వ్యత్యాసం జాబితాలో ఉన్న 27 లక్షల మంది ఎన్నికల సంఘానికి వ్యతిరేకంగా అప్పీలుకు వెళ్లే హక్కున్నప్పటికీ, అది లేకుండా పోయింది. ఓటరు జాబితాలో తమ స్థానాలను చూసుకోలేని నిస్సహాయ స్థితిలో పడ్డారు. ఫిర్యాదులతో అప్పిలేట్ ముందు ఎవరైతే వేచి ఉన్నారో వారి వివాదాలు ఎటూ తేలకుండానే ఎన్నికల కమిషన్ తనపని తాను చేసుకునిపోతోంది. వీరి ఫిర్యాదులను గాలికి విడిచిపెట్టి ఎన్నికలను కమిషన్ నిర్వహించడానికి సిద్ధమైతే ఇది అత్యంత నీచమైన నాటకం అవుతుంది. పౌరులను ఓటరు జాబితా నుంచి ఎందుకు తొలగించారో దానికి తగిన సాక్ష్యాధారాలు ఎన్నికల కమిషన్ నిరూపించగలగాలి. అలా కాకుండా 'మిమ్మల్ని ఓటర్ల జాబితా నుంచి ఎందుకు కొనసాగించాలి?' అని పౌరులను ఎన్నికల కమిషన్ ప్రశ్నిస్తే అంతకన్నా విడ్డూరం మరొకటి ఉండదు. అది సహజ న్యాయ సూత్రాలకు, రాజ్యాంగ నిబంధనలకు విరుద్ధం. ఒక పౌరుడ్ని ఓటరుగా నిరూపించుకోమనడం న్యాయబద్ధమైన ప్రక్రియను పాటించకపోవడమే అవుతుంది. పౌరుడి రాజ్యాంగపరమైన ఓటు హక్కుకు భంగం కలిగించేలా ఎన్నికల సంఘం బాధ్యతలను విస్మరించే పరిస్థితి ఎదురైనప్పుడు రాష్ట్రపతి, సుప్రీం కోర్టు జోక్యం చేసుకోవడం తప్పనిసరి. పౌరుల హక్కులను కాపాడేందుకు, రాజ్యాంగపరమైన ఆదేశాలను అమలు చేయాల్సిన బాధ్యత వారిపై ఉంది. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత కీలకమైనది.

# స్వర్ణ నారావారిపల్లె అభివృద్ధి నమూనాలో స్వర్ణ చంద్రగిరి

## వ్యవసాయ రంగంలో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం వినియోగం

## యూరియా వినియోగాన్ని తగ్గిస్తూ ప్రకృతి వ్యవసాయంపై ప్రోత్సాహం

## మత్స్యకారులకు జీవనోపాధి కోసం చంద్రగిరి పరిధి చెరువుల అభివృద్ధి

## అధికారులతో సమీక్షలో కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్ ఆదేశం

**తిరుపతి,**

స్వర్ణ నారావారిప్లలె అభివృద్ధి నమూనాను ఆదర్శంగా తీసుకొని, స్వర్ణ చంద్రగిరి ప్రాంతాన్ని సమగ్రంగా అభివృద్ధి చేయడానికి జిల్లా అధికారులు ప్రణాళికాబద్ధంగా త్వరితగతిన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్ ఆదేశించారు. సోమవారం స్థానిక కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో, స్వర్ణ చంద్రగిరి అభివృద్ధి అంశంపై తిరుపతి ఆర్డీవో రామ్మోహన్, స్వర్ణ చంద్రగిరి ప్రత్యేక అధికారి మరియు జిల్లా పంచాయతీ అధికారి సుశీల దేవి,ఇతర శాఖల అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, వ్యవసాయ రంగంలో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తూ నూతన పంటల సాగుపై రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు. యూరియా వినియోగాన్ని తగ్గిస్తూ ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహించాలని, చిరుధాన్యాల సాగుపై రైతులను ఆకర్షిస్తూ పీఎండీఎస్ కిట్లను అందించాలని తెలిపారు. రైతుల ఆదాయాన్ని పెంచేందుకు పాల ఉత్పత్తి అభివృద్ధి, రైతు బజార్ల ఏర్పాటు వంటి చర్యలు చేపట్టాలని అన్నారు. ఉద్యానవన రంగంలో మామిడి తోటల అభివృద్ధికి మ్యాంగో ఫ్రూట్ కవర్ల వినియోగంపై అవగాహన కల్పించాలని సూచించారు. చంద్రగిరి పరిధిలోని చెరువులను గుర్తించి, మత్స్యకారులకు జీవనోపాధి కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. విద్యా రంగంలో డిజిటల్ ఎడ్యుకేషన్‌ను బలోపేతం చేయాలని, పాఠశాలలలో పెండింగ్ లో పనులను సమర్థవంతంగా అమలు చేయాలని, 'మనబడి ? మన భవిష్యత్తు' కార్యక్రమం కింద పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రణాళికను పటిష్టంగా అమలు చేయాలన్నారు. సంక్షేమ వసతి గృహాల్లో మౌలిక సదుపాయాలు కల్పించడం, ఇంప్రూవ్‌మెంట్ ప్యానెల్‌లు ఏర్పాటు చేయడం, విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు, యోగా తరగతులు నిర్వహించడం వంటి చర్యలు చేపట్టాలని తెలిపారు. స్వర్ణ చంద్రగిరిలో ప్రతి ఇంటికి రూఫ్‌టాప్ సోలార్ వ్యవస్థలు ఏర్పాటు చేయాలని, అర్హులైన వారికి గృహాలు మంజూరు చేయాలని సూచించారు. జల జీవన్ మిషన్ కింద ప్రతి ఇంటికి తాగునీటి కనెక్షన్ అందించాల్సిందిగా చెప్పారు. పశువైద్య అధికారులు పశు సంబంధించిన ప్రతిపాదనలు పంపాలని, ఏబిహెచ్‌ఏ నమోదును 100శాతం పూర్తి చేయాలని ఆదేశించారు. అంగన్వాడీ కేంద్రాల భవనాల నిర్మాణాన్ని వేగవంతం చేయాలని, పోషణ్ 2.0 పథకంపై అవగాహన కల్పించాలని తెలిపారు. జిల్లా నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాల ద్వారా యువతకు శిక్షణ అందించి ఉపాధి అవకాశాలు కల్పించాలని సూచించారు. ఎంపీడీవోలు యూన్గి÷డ్ ఫ్యామిలీ సర్వేను పూర్తి చేయాలని, ప్రతి ఒక్కరికీ ఆధార్, జనన ధృవపత్రాలు అందుబాటులో ఉండేలా చూడాలని తెలిపారు. ఎన్‌ఆర్‌ఈజీఎస్ కింద స్వర్ణ చంద్రగిరి అభివృద్ధికి సంబంధించిన పనులను పూర్తి చేయాలని, జిల్లా అధికారులు అందరూ సమన్వయంతో



వులకు ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన మందులు అందజేశారు. గేదెలు, ఎద్దులు, మేకలు, గొర్రెలకు వ్యాధి నిరోధక టీకాలు వేయడం జరిగింది. అలాగే కీటకనాశన మందులు పంపిణీ చేసి పశువులను వ్యాధుల నుండి రక్షించే చర్యలు చేపట్టాలన్నారు.పశుసంవర్ధక శాఖ ద్వారా అందిస్తున్న పథకాలు, సబ్సిడీలు, బీమా సదుపాయాలపై రైతులకు వివరాలు తెలియ చేయాలన్నారు. ఆధునిక పద్ధతుల్లో పశు పోషణ చేయడం ద్వారా అదనపు ఆదాయం పొందవచ్చని సూచించారు. శిబిరంలో పాల్గొన్న రైతులు పశువుల సంరక్షణకు సంబంధించిన సందేహాలను నిపుణులను అడిగి నివృత్తి చేసుకున్నారు. ఈ శిబిరం ద్వారా పశువుల ఆరోగ్య పరిస్థితి మెరుగుపడటంతో పాటు రైతులకు ఉపయోగకరమైన సమాచారం అందించాలని తెలిపారు. సంజీవని ప్రాజెక్టుకు పనిచేసి అభివృద్ధి సాధించేందుకు కృషి చేయాలని తెలిపారు. అన్ని శాఖ ల వారు అందరూ సమన్వయంతో వారికి కేటాయించిన విధులను నిర్దేశిరచిన సమయంలోపల పూర్తి చేయాలని సూచించారు. అనంతరం భారత ప్రభుత్వం ఆధ్వర్యంలో నారీ శక్తి వందన సమ్మేళనానికి సంబంధించిన గౌరవ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గారు ప్రసంగిస్తున్న సందేశాన్ని వర్చువల్ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. సమావేశంలో డి ఈ ఓ కుమార్, సి పి ఓ రాజశేఖర్, ద్వామా పి డి శ్రీనివాసరావు, డి ఆర్ డి ఏ పి డి శోభన్ బాబు, డి ఎమ్ అండ్ హెచ్ ఓ బాలకృష్ణ నాయక్,వ్యవసాయ శాఖ అధికారి ప్రసాద రావు, వివిధ శాఖల జిల్లా అధికారులు, మండల అధికారులు పాల్గొన్నారు.

# తండ్రి చనిపోతే సిఎంకోసం పైరవీలు

**అమరావతి,**

శవరాజకీయలు నెరపడంలో జగన్ దిట్ట అని, వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై ఏపీ వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు సంచలన వ్యాఖ్యలు చేశారు. దివంగత మాజీ సీఎం వైఎస్ రాజశేఖర్ రెడ్డి, జగన్ తన తండ్రి శవం పక్కన ఉండగానే ముఖ్యమంత్రి కుర్చీ కోసం సంతకాలు సేకరించిన ఘనుడని సెటైర్లు గుప్పించారు. ఆయన శవ రాజకీయాలు చేస్తున్నారని విమర్శించారు. సోమవారం మంగళగిరిలోని టీడీపీ కార్యాలయంలో అచ్చెన్నాయుడు మీడియాతో మాట్లాడారు. జగన్ రెడ్డి చరిత్ర ఈ రాష్ట్రానికి వెన్నతో పెట్టిన విద్య అని ఎద్దేవా చేశారు. ఆనాడు జగన్‌కు ఉన్న అధికార దాహం చూసే, ప్రజలు గత ఎన్నికల్లో 11 సీట్లు ఇచ్చి వైసీపీ అడ్రస్ గల్లంతు చేశారని అచ్చెన్నాయుడు విమర్శించారు. జనం ఆయనను ఛీత్కరించుకున్నా.. ఇంకా సిగ్గులేకుండా అమరావతిపై అబద్ధాలు, మావిగన్ అంటూ డైవర్షన్ పాలిటిక్స్ చేస్తారా..? అని ధ్వజమెత్తారు. అమరావతిని అక్షయపాత్రగా మార్చి తమ ప్రభుత్వం అభివృద్ధి చేస్తుంటే.. జగన్ అండ్ కో అవినీతికి అది కామధేనువులా కనిపించడం మీ దిగజారుడుతనానికి నిదర్శనమని విమర్శించారు. ప్రజలు పెట్టిన వాత ఇంకా పచ్చిగానే ఉందని, అది మర్చిపోయి మాట్లాడితే మళ్లీ అదే గతి పడుతుందని అచ్చెన్నాయుడు హెచ్చరించారు.

# మహిళా రిజర్వేషన్ బిల్లుపై మోడీ కపట నాటకం

**విశాఖపట్టణం,**

మహిళా రిజర్వేషన్ బిల్లుపై మోడీ ప్రభుత్వం కపట నాటకం ఆడుతుందని సిపిఎం నేతలు మండిపడ్డారు. మహిళా రిజర్వేషన్ బిల్లుపై సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రస్తుతం జరుగుతున్న ఐదు రాష్ట్రాల ఎన్నికల నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం ఈ చర్చ చేస్తుందని ఆగ్రహించారు. 2023లోనే చట్టం అయినప్పుడే 2011 జనాభా లెక్కల ఆధారంగా చట్టాన్ని అమలు చేయాలని సిపిఎం కోరిందని తెలిపారు. అప్పుడు డిలిమిటేషన్, సీట్ల పెంపుదల, సెన్సస్ అయిన తరువాత అమలు చేస్తామని కేంద్ర ప్రభుత్వం మాయమాటలు చెప్పిందని తెలిపారు. కానీ ఇప్పుడు అవేమి జరగకపోయినా మహిళా రిజర్వేషన్ బిల్లుపై చర్చ కోసం 3రోజుల పాటు ప్రత్యేక పార్లమెంట్ సమావేశాలు ఏర్పాటు చేస్తున్నారని ఆగ్రహించారు. బిల్లుకి మద్దతు ఇవ్వాలని ప్రధాని మోడీ రాజకీయ పార్టీల ఫ్లోర్ లీడర్లకు లేఖ రాయడం నాటమని తెలిపారు. రాష్ట్రాల ప్రతినిధుల అభిప్రాయాలను తెలుసుకోకుండా, కేంద్రం నిర్ణయాలను అమలు చేయాలని ఏకపక్ష వైఖరిని ఖండిస్తున్నట్లు తెలిపారు. డిలిమిటేషన్ ను జనాభా ప్రాతిపదికన కాకుండా సీట్ల పెంపుదలను బట్టి అమలు చేయాలని అనేక రాష్ట్రాలు ప్రతిపాదించాయని తెలిపారు. డిలిమిటేషన్ తో సంబంధం తేకుండా మహిళా రిజర్వేషన్ బిల్లును అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో కేంద్ర కమిటీ సభ్యులు లోకనాథం పాల్గొన్నారు.

# పాదచారులపై దూసుకెళ్లిన ట్రక్కు

**రాజ్‌కోట్,**

ఓ ట్రక్కు అదుపుతప్పి రోడ్డు పక్కన నడుచుకుంటూ వెళ్తున్న యాత్రికులపైకి దూసుకెళ్లింది. ఈ ప్రమాదంలో ఏడుగురు అక్కడికక్కడే మరణించారు. వారిలో ఆరుగురు యాత్రికులు కాగా.. మరో వ్యక్తి రోడ్డు పక్కన తన వాహనం టైరు మారుస్తున్న డంపర్ డ్రైవర్. యాత్రికులు రాజస్థాన్‌లోని రాజ్‌కోట్ లోని గద్కా గ్రామం నుంచి దేకావాలా లోని మహదేవ్ ఆలయానికి వెళు తుండగా.. సోమవారం తెల్లవారుజామున లఖ్తర్-విరామ్‌గామ్ రహదారిపై భాస్కర్‌పారా సమీపంలో ప్రమాదం జరిగింది. రాజ్‌కోట్‌లోని గధ్కా గ్రామం నుంచి దేకావాలాలోని మహాదేవ్ ఆలయానికి నడుచుకుంటూ వెళ్తున్న యాత్రికులు.. మార్గమధ్యలో భాస్కర్‌పారా సమీపంలో ఓ వ్యక్తి రోడ్డుపై ఆగిపోయిన డంపర్‌కు టైరు మారుస్తున్నాడు. యాత్రికులు ఆ డంపర్‌ను దాటుతున్న సమయంలో వెనుక నుంచి వేగంగా దూసుకొచ్చిన ట్రక్కు వారిని ఢీకొట్టింది.

# ఆస్తిపన్ను బకాయిలపై 50శాతం వడ్డీ రాయితీ

## నెలఖారు వరకు గడువు పొడిగింపు

**అమరావతి,**

: పట్టణ ప్రాంతాల్లో ఆస్తిపన్ను బకాయిలపై ఆస్తిపన్ను బకాయిల చెల్లింపుపై ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. 31 మార్చి 2026 నాటికి ఉన్న బకాయిలపై వడ్డీలో 50 శాతం రాయితీ ఇవ్వాలని నిర్ణయించింది. అయితే ఈ గడువును ఈ నెలాఖరు వరకు పొగిస్తూ ఉత్తర్వులు ఇచ్చింది. ఈ రాయితీని పొందాలంటే బకాయి మొత్తం పూర్తిగా చెల్లించి, మిగిలిన 50 శాతం వడ్డీని ఒకేసారి చెల్లించాల్సి ఉంటుంది. ఇది ఆస్తిపన్ను చెల్లించని వారికి గోల్డెన్ ఛాన్స్ అని చెప్పుకోవాలి. సీడీఎమ్ఏ కమిషనర్ సంపత్ కుమార్ సూచనల మేరకు.. ఈ రాయితీ అమలు ఏప్రిల్ 30 వరకు మాత్రమే అమల్లో ఉండనుంది. 2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన బకాయిలపై మాత్రమే 50 శాతం వడ్డీ రాయితీ వర్తిస్తుంది. పట్టణ ప్రజలు ఈ అవకాశాన్ని వెంటనే వినియోగించుకోవాలని అధికారులు విజ్ఞప్తి చేశారు. 2026-27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన ఆస్తిపన్నును ఏప్రిల్ 30, 2026 లోపు ముందస్తుగా మొత్తం చెల్లించేవారికి 5 శాతం అదనపు రాయితీ కూడా లభిస్తుంది. మున్సిపాలిటీలు, మున్సిపల్ కార్పొరేషన్లలోనూ రాయితీ అమలులో ఉండనుంది. పట్టణాభివృద్ధికి పన్నులు చెల్లించాలని అధికారులు విజ్ఞప్తి చేశారు. ప్రజలు ఆలస్యం చేయకుండా వెంటనే సమీప మున్సిపల్ కార్యాలయం, ఆన్‌లైన్ పోర్టల్ ద్వారా ఆస్తి పన్ను చెల్లించి ఈ సువర్ణ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అధికారులు సూచించారు.

# వివోవోల వేతన బకాయిలు చెల్లించాలి

## సిఐటియు ఆధ్వర్యంలో ఆందోళన

**కర్నూలు**

వివోఏలకు మూడు నెలల వేతన బకాయిలు కనీస వేతనాలు చెల్లించాలని హెచ్‌ఆర్ పాలసీని అమలు చేయాలని, శ్రీనిధి బకాయల చెల్లింపు సెల్ ఫోన్స్ గ్రూప్ ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని అభయహస్తం మహిళా మార్ట్ లో పెట్టిన పెట్టుబడులు పొదుపు మహిళలకు తిరిగి చెల్లించాలని వడ్డీ రాయితీ ఇవ్వాలని కోరుతూ సిఐటియు ఆధ్వర్యంలో సోమవారం నందికొట్కూరు తాసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా చేపట్టారు. ఈ కార్యక్రమానికి వివోఏల సంఘం నాయకులు పుల్లం రాజు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు పట్టణ కార్యదర్శి టి గోపాలకృష్ణ మాట్లాడుతూ వెలుగు వివోఏలకు కనీస వేతనాలు చెల్లించాలని అన్నారు రాష్ట్రంలో 28,000 మంది వీవోఏలు పొదుపు సంఘాలు మహిళలకు దీర్ఘకాలంగా సేవలందిస్తున్నారు. కనీస వేతనం ఉద్యోగ భద్రత కోసం మొబైల్ సిమ్ కార్డ్స్ గ్రూప్ ఇన్సూరెన్స్ సౌకర్యం తదితర డిమాండ్ల సాధనకై ఆందోళనలు పోరాటాలు నిర్వహించాలని అన్నారు. వేతనాలు పెరిగి ఏడు సంవత్సరాలయింది పెరుగుతున్న ధరలకు అనుకూలంగా వేతనాలు పెంచాలన్నారు. తక్షణమే వివో ఏ లకు మూడు నెలల వేతన బకాయిలు కనీస వేతనాలు చెల్లించాలన్నారు. లేని పక్షంలో సీఐటీయూ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని వారు హెచ్చరించారు. అనంతరం సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని తాసిల్దారు శ్రీనివాసులు గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో వివోఏలు. మహేశ్వరమ్మ. సతీష్. నాగరాజు. ఆదం. లక్ష్మి. మౌలాలి తదితరులు పాల్గొన్నారు.

న్యూస్ వార్
వార్తా పత్రిక

## సిపిఎల్ టీడీపీ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి



**న్యూస్ వార్ చౌటుప్పల్ :**

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యొక్క 135వ జయంతి సందర్భంగా చౌటుప్పల్ తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు బడుగు లక్ష్మయ్య అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించిన అనంతరము మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్వహణలో ప్రధాన భూమిక పోషించిన బిఆర్ అంబేద్కర్ బడుగు బలహీన, దళిత, మైనార్టీ వర్గాల అభ్యున్నతి కొరకు రాజ్యాంగంలో పొందుపరిచిన రిజర్వేషన్లను అమలు సక్రమంగా అమలుచేయాలని, దళిత వర్గాలకు చట్టసభలలో రిజర్వేషన్లు కల్పిస్తూ తీసుకున్నటువంటి నిర్ణయం హర్షనీయమని వారి యొక్క ఆశయాలు నెరవేరేవిధంగా ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ కులాలకు రిజర్వేషన్ ఆధారంగాను మహిళలకు సీట్ల కేటాయింపులో సగభాగం రిజర్వేషన్ కల్పిస్తూ భారత ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ సందర్భంగా బాబాసాహెబ్ కు నివాళులు అర్పించిన వారిలో టిడిపి మండల పార్టీ ఉపాధ్యక్షులు నల్ల పర్వతాలు యాదవ్ మండల అధికార ప్రతినిధి పాశం రఘుపతి జిల్లా నాయకు డు యాట వెంకటేశం, మండల కార్యనిర్వాహణ కార్యదర్శి తడక కోటేష్ మున్సిపల్ ఉపాధ్యక్షులు గోశిక పాండు తెలుగు యువత అధ్యక్షులు బోదుల గణేష్ మున్సిపల్ కమిటీ నాయకులు అంతటి కిష్టయ్య బోదుల దీపక్ బోదుల గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## లింగోజిగూడెం హైవే వద్ద ఘనంగా బాబాసాహెబ్ జయంతి



**న్యూస్ వార్ చౌటుప్పల్ :**

లింగోజిగూడెం హైవే వద్ద బాబాసాహెబ్ జయంతి సందర్భంగా మున్సిపల్ చైర్మన్ మొగుదల పావని రమేష్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి భారత రాజ్యాంగ నిర్మాతగా అంబెద్కర్ ఈదేశానికి చేసిన సేవలను కొనియాడారు. వీరితోపాటు చౌటుప్పల్ వ్యవసాయ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య, కౌన్సిలర్ పల్లె లావణ్య సురేందర్ రెడ్డి, బండమీది మల్లేష్, లింగోజిగూడెం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పర్నె శివారెడ్డి, ఉపాధ్యక్షులు ఎర్రగోని నవీన్ యాదవ్, ప్రధాన కార్యదర్శి బోసి హరిబాబు, కార్యదర్శి తీగల రాజు, ఎస్సీ సెల్ అధ్యక్షులు అనుమాస్పేట లింగస్వామి, మున్సిపల్ ఉపాధ్యక్షులు కళ్లెం దయాకర్ రెడ్డి,ఎర్రగోని లింగస్వామి, శివమహదేవ దేవాలయ చైర్మన్ బండమీది ఎల్లయ్య, ప్రధాన కార్యదర్శి బండమీది వెంకటేష్, ఊదరి అంజయ్య, బాతరాజు యాదయ్య, బోసి శంకర్, ఊదరి క్రాంతి, బాతరాజు రాజశేఖర్, ముత్యాలు సునీల్, బాతరాజు రాజశేఖర్, బద్రి సాయిరాం, బాతరాజు యాదగిరి, ముత్యాల సునీల్, ముత్యాల కిరణ్, పిల్ల వెంకటేష్, మొదలైన వారు బాబా సాహెబ్ కు పులమాలలు సమర్పించి ఘనంగా నివాళులు అర్పించారు.

## ఒకే మొబైల్ నంబర్ నమోదు చేసుకోండి

### రైతులకు నాంపల్లి మండల వ్యవసాయ అధికారి సూచన

**న్యూస్ వార్ నాంపల్లి ప్రతినిధి:**

రైతులందరు తమకు ప్రభుత్వం అందజేస్తున్న రైతు భరోసా, ఫార్మర్స్ రిజిస్ట్రేషన్, మరియు ఫెర్టిలైజర్ బుకింగ్ యాప్‌లలో ఒకే మొబైల్ నంబర్‌ను నమోదు చేసుకోవాలని నాంపల్లి మండల వ్యవసాయ అధికారి బండారు శివ రైతులకు సూచించారు. ప్రభుత్వ పథకాలు మరియు ఎరువుల కొనుగోలు ప్రక్రియను మరింత సులభతరం చేసేందుకు ఈ మూడు విభాగాలలో ఒకే ఫోన్ నెంబర్ ఉండాలని రైతులు వేరువేరు ఫోన్ నెంబర్లు ఇచ్చినట్లయితే భవిష్యత్తులో ఎరువుల బుకింగ్ సమయంలోను ఇతరత్రా పథకాల అమలులోను సాంకేతిక ఇబ్బందులు ఎదురయ్యే అవకాశం ఉంటుందని. కాబట్టి రైతులందరూ సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారులను సంప్రదించి తమ మొబైల్ నెంబర్లను సరి చూసుకోవాలని మొబైల్ నెంబర్లు వేరువేరుగా ఇచ్చినట్లయితే వాటిని మార్చి ఒకే మొబైల్ నెంబర్ ఇవ్వాలని తెలియజేశారు.



# గుండ్రపల్లిలో అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు

**న్యూస్ వార్ చండూర్ :**

భారత రాజ్యాంగ నిర్మాత, ప్రపంచ మేధావి, భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు గుండ్రపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఎస్సీ డిపార్ట్మెంట్ నల్లగొండ జిల్లా ఉపాధ్యక్షులు కురుపాటి గణేష్ ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈకార్యక్రమంలో భాగంగా అంబేద్కర్ విగ్రహాన్ని భారీ గజమాలతో సత్కరించి, నివాళులర్పించిన అనంతరం. కురుపాటి గణేష్ మాట్లాడుతూ, దేశానికి దిశానిర్దేశం చేసిన మహనీయుడు అంబేద్కర్ అని, ఆయన రాసిన రాజ్యాంగం వల్లే నేడు అణగారిన వర్గాలకు హక్కులు లభిస్తున్నాయని కొనియాడారు. కులమతాలకు అతీతంగా ప్రతి ఒక్కరూ ఆయన చూపిన బాటలో నడవాలని, సమానత్వ సాధన కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా గ్రామంలోని పేదలకు, వృద్ధులకు మరియు చిన్నారులకు పండ్ల పంపిణీ చేశారు.ఈ వేడుకల్లో చండూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ భూతరాజు ఆంజనేయులు, కాంగ్రెస్ పార్టీ గుండ్రపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు కాసాల పాండురంగారెడ్డి, ఉపాధ్యక్షులు కురుపాటి శ్రీను,కాంగ్రెస్ నాయకులు ఎలవర్తి



శ్రీను,కురుపాటి పరమేష్,ఎలవర్తి రవి, కురుపాటి రాములు, సత్తయ్య, పలువురు గ్రామ నాయకులు, యువజన సంఘాల ప్రతినిధులు, గ్రామ ప్రజలు, మహిళలు పాల్గొని అంబేద్కర్ జయంతిని విజయవంతం చేశారు.

# ప్రమాద రహిత సమాజం కోసం పౌరులందరూ ఏకం కావాలి..

### మానవహారంగా ఏర్పడి రోడ్డు భద్రత నియమాలను పాటిస్తామని ప్రతిజ్ఞ చేస్తూ ప్రజల్లో చైతన్యం నింపిన ఉప ముఖ్యమంత్రి మల్లుభ ట్టివిక్రమార్క

ప్రమాద రహిత సమాజం కోసం పౌరులందరూ ఏకం కావాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క పిలుపునిచ్చారు.మంగళవారం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ,టీపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, పోలీస్ కమిషనర్ సునీల్ దత్,నగరపాలక సంస్థ కమీషనర్ అభిషేక్ అగస్త్య, డియఫ్ వో సిర్ధార్ విక్రమ్ సింగ్, నగర మేయర్ పునకొల్లు నీరజ ఖమ్మం నగరంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.అనంతరం ప్రజాపాలన –



ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా, రోడ్డు ప్రమాదాలను తగ్గించడం మరియు వాహనదారులలో ట్రాఫిక్ నియమాలపై అవగాహన పెంచడం లక్ష్యంతో నిర్వహిస్తున్న అరైవ్ ఆలైవ్ కార్యక్రమంలో భాగంగా రోడ్డు భద్రత మానవహారంగా ఏర్పడి రహదారి నియమాలను పాటిస్తామని ప్రతిజ్ఞ చేస్తూ ప్రజల్లో చైతన్యం నింపారు. విద్యార్థులు, స్వచ్ఛంద సంస్థలు, వివిధ శాఖల అధికారులు, ఉద్యోగులు,





పోలీసులు ప్రజా ప్రతినిధులు నాయకులు వివిధ వర్గాల ప్రజలు సంయుక్తంగా వేగ నియంత్రణ వంటి నిబంధనలను పాటిస్తూ, సురక్షిత ప్రయాణం, హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించడం ప్రాణరక్షణకు కీలకమని, మద్యం సేవించి వాహనం నడపడం, అతివేగం ప్రాణాంతకమని అధికారులు అవగాహన కల్పించారు.

## మరికల్ యువకమండలి ఆధ్వర్యంలో చలివేంద్రం ప్రారంభం ;

**–యువకమండలి అధ్యక్షులు, శ్రీకాంత్ రెడ్డి ;**

మరికల్, : తీవ్రమైన వేసవి తణత్మకాలంలో స్థానికులకు సహాయం చేసేందుకు మరికల్ మండల కేంద్రంలోని తెలంగాణ కూడలిలో గల గ్రంథాలయం ముందు



మంగళవారం యువకమండలి ఆధ్వర్యంలో చలివేంద్రం ప్రారంభమైంది. ఈ సౌకర్యం రోజుకు వందలాది మంది బాటసారులకు, గ్రామస్థులకు ఉచితంగా చల్లటి నీరు అందించనుంది. హీట్ వేవ్ ప్రభావం తగ్గే వరకు, అంటే వేసవి పూర్తి కావరకు ఇది నిరంతరం అందుబాటులో ఉంటుందని యువకమండలి నిర్వాహకులు తెలిపారు. ఈ చలివేంద్రం ఏర్పాటుకు రాందేవ్ ఫ్యాషన్స్, మరికల్, స్వయంగా దాన్దారాలు చేశారు. స్వచ్ఛమైన డ్రింకింగ్ వాటర్ వ్యవస్థలు ఏర్పాటు చేయబడ్డాయి. "వేసవిలో రోడ్డు ప్రయాణికులు, కార్మికులు ఎదుర్కొనే కష్టాలను తగ్గించాలనే ఉద్దేశ్యం" అని యువకమండలి అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి పేర్కొన్నారు. కార్యక్రమంలో మరికల్ ఎస్ఐ మహేశ్వరి, నారాయణపేట జిల్లా కాంగ్రెస్ నాయకులు సూర్య మోహన్ రెడ్డి, గ్రామ సర్పంచ్ గూబ చెన్నయ్య, యువకమండలి పాలకవర్గం సభ్యులు, అఖిలపక్ష నాయకులు, యువజన సంఘాల నాయకులు, అలాగే వివిధ గ్రామాల నుంచి వచ్చిన యువకులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. అందరూ కలిసి రిబ్బన్ కట్ చేసి చలివేంద్రాన్ని ఔపచారికంగా ప్రారంభించారు. ఈ సేవా కార్యక్రమం మరికల్ ప్రాంతంలో సామాజిక బాధ్యత అవగాహనను పెంచుతోందని స్థానికులు స్వాగతించారు.

## పసుపుల గ్రామంలో అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా:



భారత రాజ్యాంగ నిర్మాత, మహాపురుషుడు డాక్టర్ బీ.ఆర్. అంబేద్కర్ 135వ జయంతిని గ్రామవాసులు విస్తృత ఉత్సవాలతో జరుపుకున్నారు. నారాయణపేట జిల్లా, మరికల్ మండలం పసుపుల గ్రామంలో భారత రాజ్యాంగ సృష్టికర్త, సామాజిక న్యాయ పోరాట సమరథుడు, దళిత ఉద్ధరణకు జీవనాదార్థం డాక్టర్ బీ.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు భారీ రంగంతో ఘనంగా జరిగాయి. ఈ పవిత్ర సందర్భంగా గ్రామ సర్పంచ్ నర్మద రవి కుమార్ గౌడ్ ముఖ్య అతిథిగా పాల్గొని, అంబేద్కర్ అమర ఆదర్శాలు, సమానత్వ–స్వేచ్ఛ–సౌభ్రాతృత్వ భావనలు గ్రామంలోని ప్రతి ఇంటి, ప్రతి హృదయంలో వ్యాపించాలని, ఆ ఆలోచనలను ఆచరణలో పెట్టుకోవాలని గ్రామవాసులకు సందేశం ఇచ్చారు.ఉప సర్పంచ్ మహేష్ కుమార్ ప్రసంగిస్తూ, అంబేద్కర్ చేసిన రాజ్యాంగ రచనలో దాగి ఉన్న సామాజిక న్యాయ స్ఫూర్తి యువతకు మార్గదర్శకంగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు, సెక్రెటరీ శేఖర్ , స్థానిక యువకులు, గ్రామ ప్రజలు, పెద్దలు, చిన్నారులు, మహిళలు అధిక సంఖ్యలో హాజరై, ఈ ఉత్సవానికి అద్దం పట్టారు. గ్రామంలోని వివిధ సంఘాల నాయకులు కూడా పాల్గొని, సామాజిక సామరస్యం, ఐక్యత పెంపొందించేలా చర్చలు జరిపారు. కార్యక్రమంలో అంబేద్కర్ భవిష్యత్తుగా పేరుపొందిన చిత్రపటానికి పూలమాలలు, పుష్పాంజలి సమర్పించి, నివాళులు అర్పించారు. ఆయన జీవిత చరిత్ర, బౌద్ధ ధర్మాన్ని స్వీకరించిన పోరాటం, రాజ్యాంగ సభలో చేసిన అమితమైన కృషి, మహాదేవరాళ్ళ పోరాటాలు గురించి గ్రామవాసులు వివరంగా చర్చించుకున్నారు. దళితులు, అణగారిన వర్గాల ఉద్ధరణ కోసం అంబేద్కర్ చేసిన అసాధారణ పోరాటాన్ని స్మరించుకుని, ఆ ఆదర్శాలను రోజువారీ జీవితంలో అమలు చేయాలని అందరూ పిలుపునిచ్చారు. ఈ ఉత్సవం గ్రామంలో సామాజిక సమానత్వ భావాన్ని మరింత బలోపేతం చేసి, ఐక్యతా శిబిరంగా మారింది.

Edited, Printed, Published & Owned by NATAVA KRISHNA RAO, Published from: Krishna Publications, 10-74, Main Road, Chandoor, (Post &Mandal) Nalgonda 508 255, Telangana, Printed at: Krishna Publications, 10-74, Main Road, Chandoor, (Post &Mandal) Nalgonda 508 255,Telangana, Editor:NATAVA KRISHNA RAO, Cell: 9440991979,